# మాసింహ్వాం పండుగఅడావిడి

శ్రీమతి ప్రాతూరి లక్ష్మమ్మగారు

సీతనాన్న ఒకరోజున "సీతయ్యా! నీకేమికావాలిపండుగకు" అన్నాడు. "నాన్న! నాకు మంచిగౌనుకావాలి" అంది. "సరే, ప్రసన్న! నీకేమికావాలి" అన్నాడు. "నాకుమంచి సంగీతంపెట్టెకావాలి, నాన్నా!" అంది. ఇంతట్లోకే సింహ్వాంగబగబా పరుగెత్తుకొనివచ్చాడు. "చూడు, సింహాం! నీకుపండుగకుఏమికావాలిరా?" అన్నాడు బాబాయి మంచముమీదపడుకొని పేపరుచదువుకుంటూను. సింహ్వాం మంచినిదానంకలవాడు. అందరిపిల్లలలాగా పెంకెపట్టుపట్టడం, ఏడవడంఎరుగడు. చక్రములవలె తనకళ్లుత్రిప్పుకొనుచు నవ్వుతూ "బాబాయి! నాకు, నాకేం, మంచిబూట్లుతెచ్చిపెట్టవే" అన్నాడు. పేపరుచదువుచున్నసందట్లో సింహ్వాం మాటకి జవాబుచెప్పలేదు బాబాయి. సింహ్వాం మంచంఎక్కి బాబాయిపొట్టకుఆనుకొని పేపరుపైకిఎత్తి "పడకవేం బాబాయి! పడకమేవే," అన్నాడు. బాబాయి సింహ్వాంపిలుపుతో స్వప్నంలోంచి జాగ్రత్తావస్థలోకివచ్చాడు. "ఏమిటెరా, సింహ్వాం!" అన్నాడు. "నేను పిలిస్తే పలుకవేం" అనియేడుపు మొదటిపాదం మూలుగు మొదలుపెట్టాడు సింహ్వాం. అప్పుడు బాబాయి "చూడు, సింహ్వాం! నీకు, పుస్తకాలుకావాల్రట్రా?" అన్నాడు. "కాదు పో," అన్నాడు సింహ్వాంకోపంగా. బాబాయికేమితోచలేదు. "ఆ, తెలిసిందిలే, జీడిమిఠాయి కాదు?" అన్నాడుబాబాయి. సింహ్వాం మూతిబిగించుకొని మాట్లాడలేదు. అప్పుడు సీత "బూట్లుకావాలిటనాన్న!" అంది. "ఓహో! బూట్లా? సరే! యేమాదరీ? నాబూట్లంటివేనా?" అన్నాడు. ఇక సింహ్వాంముఖం వికసించింది. బాబాయి సింహ్వాన్నియెత్తుకు ముద్దుపెట్టుకున్నాడు. సింహ్వాం గబగబతల్లిదగ్గరకు పరిగెత్తుకువచ్చాడు. "బాబాయి నాకు బూట్లుకొంటానన్నాడు" అనిఅమ్మతోచెప్పాడు. అమ్మనవ్వింది. పిన్ని సింహ్వాంతోటి "మాకేమితెప్పిస్తావురా?" అంది. "ఏంకావాలిచెప్పు, బాబాయితోచెపుతానుత్వరగాచెప్పు, పిన్నీ!" అన్నాడు. "మాకు మంచిసేముబెత్తంకావాలి" అంది. సింహ్వాం గబగబవచ్చి "బాబాయి! పిన్నికి బెత్తంకావాలిట" అన్నాడు. బాబాయి నవ్వి "బెత్తం మీపిన్నికి యెందుకుకావాలో తెలుసునా?" అన్నాడు. "ఎందుకు బాబాయి!" అన్నాడుసింహ్వాం. "నిన్నుకొట్టడానికి" అన్నాడు. "అమ్మో! అవుతె, తేవద్దు బాబాయి!" అన్నాడుసింహ్వాం. ఇంతట్లోకేఅక్కడికి పిన్ని వచ్చింది. "పిన్నిచెప్పిందితేకు, బాబాయి!" అనిసింహ్వాంపరిగెత్తాడు. "చూడండి, శకుంతలకి జడకుప్పెలుతేవాలి పండక్కి" అంది పిన్ని. "దానితరుపున నీవువకాల్తనామా యేమిటి?" అన్నాడు బాబాయి.

బెజవాడ బయలుదేరివెళ్లాడు. పండుగనాడుతీరదని పండుగిరేపనగానె పిల్లలందరికీ తలంటిసీళ్లుపోసిందివాళ్లమ్మ. బాబాయియెప్పుడువస్తాడుఅని యెదురుచూస్తున్నారు పిల్లలంతాను. బండిఆగింది. బాబాయి వచ్చాడు. పిల్లలంతాచుట్టేశారు. పిల్లల్నితప్పించుకుని సామానంతాయింట్లోపెట్టి, బండీకిరాయియిచ్చుట పిల్లలగోలలో బాబాయిమరచిపోయినా

బండివాడు అడిగిపుచ్చుకొని వెళ్ళిపోయినాడు. సీతక్కయ్య తండ్రి తెచ్చిన దవనం, మల్లె పువ్వులు, గులాబిపువ్వులు పట్టుకెళ్ళి తల్లిచేతజడవేయించుకొంది. శకుంతలకు జడకుప్పెలు వేసి పువ్వులుపెట్టిందివాళ్ళమ్మ. సీతక్కయ్య తనకుతెచ్చినగౌనుతొడుక్కొని పండుగ ముస్తాబుపూర్తిచేసింది సింహ్వాంపిల్లతయారయినాడు చిన్నపంట్లాం, కోటు, టోపిపెట్టుకొని, బాబాయితెచ్చినబూట్లు తొడుక్కొని. ఒళ్లుతెలియనిఆనందంలో, అటుయిటుపరిగెత్తుకుంటూ అడుతున్నాడు. ప్రసున్నకుకోపంవచ్చి మూలుగుతున్నా, పెదనాన్న తెచ్చిన నాగరం చూచేటప్పటికి మూలుగెగిరిపోయి తనసంగీతంపెట్టిప్పాడుకుంటూ పిల్లలందరిలో కలిసింది. కేకలువేసుకుంటూ ఆడుతున్నారు. వీళ్ళఅడావిడికి అంతా వాకట్లోకివచ్చారు. సింహ్వాం పిన్నినిచూచి "బాబాయి నీవుచెప్పిందితేలోదోయి" అంటూ నవ్వుతుగంతులుపెట్టాడు. బాబాయి పిన్నివయిపుచూచినవ్వాడు. "దొంగసింహ్వామా! నీపనిపట్టిస్తానుండు" అని పిన్నిపట్టుకోపోయింది. సింహ్వాంపిల్ల తప్పించుకు తండ్రివద్దకుపరిగెత్తి దాక్కొని "యికదా" అనినవ్వాడు.—పిన్ని ఓడిపోయింది.

* * * * *

నేను పండుగకువెళ్ళవలెనని, యెన్నాళ్ళపట్టో అనుకోవడమేకాని యెప్పుడూ మాప యింటికివెళ్లడంపడలేదు. కాని యీసారి నేను తప్పకవెళదామని అనుకుంటూయుండగానే మాపాపాయిపుట్టినరోజకు తప్పక అందరిని రావలసినదని యుత్తరంకూడా రావడంచేత, ప్రయాణం యీదఫా తప్పదుఅనుకున్నాను. మాకురయిలు దూరమగుటచేత, మోటారు మావూరిమీదుగావెళుతుందికనుక, మోటారులోనె అంతాప్రయాణంఅయాము. కొంత దూరంవెళ్లేటప్పటికి మోటారుచెడిపోయింది. నడిదోవలో, మిట్టమధ్యాన్నంయెండలోదిగి ఒకచెట్టునీడనుకూర్చున్నాము. కొంతసేపయినాక కారుబాగుచేసి ముందుస్త్రీలనుయెక్కించి కొంతదూరంతోసుకుంటూపరుగెత్తి తరువాత యెక్కారుప్రయాణీకులంతాను. మోటారు దిగి మాయింటికివెళ్లేటప్పటికి అందరు భోజనములుచేస్తూయున్నారు. భోజనాలసందడిలో కూడా మేమురాలేదని తల్చుకుంటూయున్నారు. మేముయింట్లోకివెళ్లేటప్పటికి మా పాపాయియెదురుగావచ్చింది. "ఇప్పటికేనా తీరినదాఅమ్మా! యిప్పుడొచ్చావుపాపం" అంటూ "అమ్మోయి!.........వచ్చారే"అని ఒకకేకవేసేటప్పటికి బొబ్బట్లువడ్డిస్తున్నమాబామ్మ "వచ్చారుఅమ్మా! మీరు రాలేదేఅనుకుంటూ యున్నాము" అంది. "పనితప్పించుకు ఫలహారంకు అందుకున్నారు"అని అప్పుడే భోజనమునకువచ్చిన స్నేహితురాలు కొంచెందెప్పింది. మోటారుకుదుపుకువొళ్ళంతా...యెండకు తలంతా మాడి యింటికి చేరేటప్పడికి యీవియ్యపురాలిదెప్పులు నా చెవిలోపడలేదు. ఎక్కడోఒకపక్కను కూర్చుని సంతోషంగానేను వాళ్లతో భోజనంచేశాను. ఈఅడావిడి అయ్యేటప్పటికి ఒంటి గంటదాటింది. అబ్బా! పండుగవచ్చిందంటే ఒంటిగంటభోజనం, సాయింత్రందాకాపనీనా?

"ముత్తయిదులువచ్చేవేళఅయింది; త్వరగా తెమలండీ" అన్న కేకలు సావిట్లోనుంచి వినపడ్డాయి. "పాపాయి! దబ్బునజడవేసుకున్నావా? నాన్నగారు కోప్పడుతూయున్నారు" అందివాళ్లఅమ్మ. ఆరోజు వీణపాటఅని కార్డులుపంపియుండుటచేత, చాలామందివస్తూ యున్నారు. మాపెద్దసావిడిఅంతానిండారుజనం. పళ్లు, పసుపు, కుంకుమలు ఒకబల్లమీదను; గంధము, అత్తరు, పన్నీరు ఒకబల్లమీదను పెట్టాము.

మాయింట్లోపండగబూచాడు సింహ్వాంగబగబావచ్చి బల్లమీదపెట్టినపళ్లు యెత్తుకుపోదామని వచ్చి వెనకాలెనుంచున్నాడు. పండుతీద్దామనికాళ్లుయెత్తేటప్పటికి బల్లకదలి గంధపుగిన్నెవలికి సింహాముగానునిండాను, వంటినిండానుపడింది. "అమ్మో! సింహం ఉండు. మీఅమ్మకనుక చూస్తె కొడుతుంది, పారిపోరా. నీముఖముచూపించకు" అందిసీత. ఒలకపోసినగంధము యెత్తుకునేలడావిడిలో వాళ్లుఉండగానె ఒకపండుతీసుకొని పారిపోయాడు సింహ్వాం.

వీణపాట చాలబాగుండుటచేత అంతా నిశ్శబ్దముగాకూర్చుని వింటూయున్నారు. ంటలయిపోవచ్చింది. అప్పడె పాటఆపారు. ఒకపక్కనుంచి అదేమిటి అదేమిటని ఎరుచూస్తూన్నారు. ఏమిటాఅనినేనుచూసాను. మబ్బురంగుగాను, వంటినిండా గంధపుచారలతో ముఖమునకుఒక పంపరపనాసడిప్ప బోర్లించుకుని అందరిమీద పడుతూలేస్తూన్న మాసింహ్వాప్పిల్లనుచూచి మేమంతా కడుపుబ్బేటట్టునవ్వాము. "ఇదేమిటిరా? సింహ్వాము!" అనిఅమాంతంగాపట్టుకుని యెత్తుకుముద్దుపెట్టుకుంటూఅడిగాను. "అమ్మ నాముఖముచూస్తె గంధముపారపోసినందుకు కొడుతుందిఅని చీతక్కయ్య చెప్పింది, నాముఖము యీటోపీలో పంపరపనాసడిప్పలోదాచుకున్నాను. ఇకనన్నుఅమ్మకొట్టదుగా" అన్నాడు. వాడిముద్దులుమూటకట్టు కబుర్లకు, దెబ్బలుతప్పించుకునే నేర్పరితనముకు మేమంతానవ్వాము—పండుగబూచాడువేషంవేసాడు సింహాంయివాళఅని పాపాయినవ్వింది. పండుగబూచాడుఅని అప్పడినుంచి మాసింహాముకు ఒకపేరువచ్చింది.

## లాలిపాట

అధికార్ల సూర్యనారాయణ రావు గారు బి.యె., బి.యల్.,

పొందుగా విందుగా
చందమామ! చూడుమోయి
ముందుగానుమాసీత
కందమిమ్మ.
సుఖువుగా తీయగా
పులుగులేమ! పాడుమమ్మ
అలుకలేక మాబాల
కులుకనిమ్మ.

మెల్లగా హాయిగా
చల్లగాలి! వీచుమమ్మ
కళ్లనిండనిద్ర మా
పిల్లకిమ్మ.
చక్కగాకాచుడీ
చుక్కలార! రేయియెల్ల
జట్టుకట్టుమీతో మా
జానకమ్మ.